


పార్టీ గీత దాటితే ఊరుకునేది లేదు

సాయి సూర్య
తెలంగాణ జిల్లాలు
బుధవారం 16 ఏప్రిల్ 2025 | పేజీలు : 4

# మంత్రి పదవి ఆశవహులకు సీఎం వార్నింగ్

## -మంత్రి వర్గ విస్తరణపై సీఎం క్లారిటీ



హైదరాబాద్-సాయి సూర్య:
రాష్ట్రంలో మంత్రి పదవులపై విస్తృత చర్చ జరుగుతోంది. ఓ వైపు ఆశవహులు బహిరంగ వ్యాఖ్యలు చేస్తుండగా...తాజా సీఎం రేవంత్ రెడ్డి వార్నింగ్ ఇచ్చారు. అంతేకాదు ఓ ఎంపీపై నేరుగా సీరియస్ అయ్యారు.
మంత్రి పదవు లపై కొంత మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బహిరంగంగానే వ్యాఖ్యలు చేస్తున్నారు. ఎవరికి వారే తమకు మంత్రి పదవి వచ్చిందని చెప్పేసుకుంటూ...పదవి రాకుండా అడ్డుపడు తున్నారనే విమర్శలు గుప్పిస్తున్నారు. దీంతో ఈ అంశం చర్చకు దారి తీసింది. కాంగ్రెస్ అంటేనే ఇలా ఉంటుందనే మరోసారి చర్చించుకునేలా చేశారు. దీంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిరియస్ అయ్యారు. ప్రభుత్వం ఈ కొన్ని నెలలుగా ప్రతిష్టాత్మకమైన పథకాలు ప్రారంభించింది. అలాగే ఎస్సీ వర్గీకరణ, బీసీ కుల గణన వంటివి చేపట్టింది. దీంతో కాంగ్రెస్ శాసన సభ పక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి మంత్రి పదవుల అంశంపై పార్టీ నేతలకు గట్టిగా వార్నింగ్ ఇచ్చారు. పార్టీ గీత దాటితే ఊరుకునేది లేదన్నారు. మంత్రి వర్గ విస్తరణపై అధిష్టానం నిర్ణయమే ఫైనల్ అని స్పష్టం చేశారు. దీనిపై ఎవరేం మాట్లాడినా ఉపయోగం లేదన్నారు. దీంతో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ప్రేమ్ సాగర్ రావు, మల్ రెడ్డి రంగారెడ్డిని ఉద్దేశించే ఈ వ్యాఖ్యలు చేశారని టాక్. రెండు రోజులుగా ఈ నేతలే మంత్రి పదవులపై బహిరంగంగా మాట్లాడుతున్నారు. దీంతో వీరినే సీఎం కౌంటర్ చేశారని అంటున్నారు. ఇక ఇదిలా ఉంటే భువనగిరి జిల్లా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిపై కూడా సీఎం రేవంత్ సీరియస్ అయ్యారట.

ఈ మధ్య కాలంలో చామల కిరణ్ కుమార్ రెడ్డి కూడా బహిరంగంగానే సీఎంపై విమర్శలు గుప్పిస్తున్నారట. దీంతో సీఎల్పీ మీటింగ్ లో సీఎం వార్నింగ్ ఇచ్చారట. దీంతో ఆశ్చర్యపోవడం పార్టీ నేతల వంతైంది. మొత్తం సీఎల్పీ మీటింగ్ వేదికగా సీఎం రేవంత్ మంత్రి పదవులు, సొంత పార్టీ నేతలు చేస్తున్న కామెంట్స్ కు స్ట్రాంగ్ కౌంటర్ ఎటాక్ చేశారని చర్చించుకుంటున్నారు. సీఎం మాటతోనైనా పార్టీ గీత దాటకుండ వ్యవహరిస్తారా? లేక ఎప్పటిలాగే తమ దారిలో నడుస్తారో చూడాలి.

# నేడు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొనే పలు కార్యక్రమాలు



షాద్ నగర్ సూర్య టుడే ప్రతినిధి (ఏప్రిల్ 15):
నేడుబుధవారం షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ పాల్గొనే కార్యక్రమాలు ఉదయం 8 గంటలకు కొత్తూరు మండలంలోని మక్తాగూడ గ్రామంలో జై బాపు, జై భీం ,జై సంవిధాన్ యాత్రలో పాల్గొంటారు.
9:00, జై బాపు, జై భీం, జై సంవిధాన్ యాత్రలో భాగంగా గూడూరు గ్రామంలో నిర్వహించే కార్యక్రమంలో పాల్గొని
10:00, జై బాపు, జై భీం, జై సంవిధాన్ యాత్రలో భాగంగా మల్లాపూర్ గ్రామంలో నిర్వహించే కార్యక్రమంలో పాల్గొంటారని. షాద్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపారు.

# రక్తదాన శిబిరం అభినందనీయం ఎమ్మెల్యే బాలు నాయక్

కొండమల్లేపల్లి సాయి సూర్య న్యూస్ ఏప్రిల్ 14
రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ అన్నారు. కొండమల్లేపల్లి ప్రెస్ వెల్ఫేర్ అసోసియేషన్( ప్రెస్ క్లబ్) ,కేయంపి హెల్పింగ్ హాండ్స్ నిర్వాహకులు ఏరుకొండ రాము, కూన భానుచందర్ ల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని సోమవారం ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో రక్తం కొరత ఉండి చాలామంది రోగులు ఇబ్బందులు పడుతూ సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. సరైన సమయంలో రక్తం దొరకకపోతే ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. ఇలాంటి తరుణంలో కొండమల్లేపల్లి ప్రెస్ క్లబ్ మరియు కేఎంపి హెల్పింగ్ హాండ్స్ నిర్వాహకులు ఏరుకొండ రాము, కూన భానుచందర్ ల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి 52 మందితో రక్తాన్ని సేకరించడం అభినందనీయమన్నారు .యువకులు రక్తదానం చేయడానికి ముందుకు రావాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. అన్ని దానాలలోకెల్లా రక్తదానం ముఖ్యమైనదని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు . రక్తదానం చేసిన యువకులను ఆయన ఈ సందర్భంగా కమిటీ సభ్యులతో కలిసి సన్మానించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి, ఎం ఏ సిరాజ్ ఖాన్, కేసాని లింగారెడ్డి ,పసునూరి యుగేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఊట్కూరి వేమన రెడ్డి ,వైస్ మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు ,మాజీ సర్పంచులు కుంభం శ్రీనివాస్ గౌడ్ , రాములు, మురళి సాయి సూర్య న్యూస్ రిపోర్ట్,లాలూ నాయక్, నాయకులు మాడుగుల యాదగిరి, శ్రీనివాస్ యాదవ్, మంటిపల్లి యాదయ్య, ఎంఏ కైసర్ ఖాన్, వాస్కుల బక్కలాయ, పిల్లి రామస్వామి, కొణిదల వెంకటయ్య, భూతరాజు



ఆంజనేయులు, బూతురాజ్ సైదులు , కుంభం గిరి, దండు రవి, గణేష్ ,శివా నాయక్, బక్కలయ, గోపి రక్తదాన శిబిరంలో రక్తాన్ని సేకరించిన దేవరకొండ ప్రభుత్వ వైద్యశాల వైద్యులు మరియు సిబ్బంది డాక్టర్ ఆంజనేయులు చారి రఫీ రాము కవిత కీర్తి తదితరులు పాల్గొన్నారు.

# జననీ చిన్నపిల్లల ఆసుపత్రి ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం విజయవంతం

## వైద్య శిబిరంలో డాక్టర్ చందులాల్ రాథోడ్, డాక్టర్ విజయలక్ష్మి

నందిగాం సూర్య టుడే ఏప్రిల్ 15 రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం నందిగామ మండలం మస్జిద్ మామిడిపల్లి గ్రామం లో మంగళవారం విజయ కార్డియాక్, మేటర్నిటీ జనని చిన్న పిల్లల ఆసుపత్రి అధ్యర్యంలో డాక్టర్ చందులాల్ కర్దియాలాజిస్ట్,డాక్టర్ విజయలక్ష్మి అధ్యర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరం లో 221 మంది స్త్రీలు, పురుషులు పాల్గొని హెల్త్ చెకప్ చేయించుకున్నారు. ఇందులో గుండె సంబంధిత పరీక్షలు, షుగర్, బీపీ, ఈసీజీ తదితర పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఇందులో 70 మందికి ఈసీజీ, కొత్తగా షుగర్,18 మందికి బీపీ,3 మందికి పక్షవాతం, 10 మందికి గుండె సంబంధిత వ్యాధి ఉన్నట్టు తెలిసింది. వారందరికీ ఉచితంగా మందులు, సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. అదేవిదంగా జనని చిన్న పిల్లల వైద్యాశాల అధ్యర్యంలో



డాక్టర్ రమాకాంత్ నాయుడు, పాల్గొని 50 మంది చిన్నపిల్లలకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, నాయకులు తదితరులు హాజరయ్యారు.

# బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్

## బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎమ్మె సత్యనారాయణ.

## ఘనంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు



కొత్తూరు, సూర్య టుడే (ఏప్రిల్ 14) బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబాసాహెబ్ అంబేద్కర్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎమ్మె సత్యనారాయణ. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని సోమవారం ఆయన మండలంలోని సిద్ధాపూర్, ఎస్బీ పల్లి, కొడిచెర్ల, పెంజర్ల, కొత్తూరు తదితర గ్రామాలలో జరిగిన జయంతి వేడుకలకు హాజరయ్యారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... అంబేద్కర్ జయంతి వేడుకలను ఒక ముఖ్యమైన పండగల జరుపుకోవాలని అన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజలు నేడు తలెత్తుకొని సమాజంలో గౌరవంగా తిరగ కలుగుతున్నారంటే అది అంబేద్కర్ చలవేనని పేర్కొన్నారు.

అంబేద్కర్ ఆశయాలకు కట్టుబడి ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడవవలసిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దెశల భీమయ్య, నరసింహ, పాండు తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

## క్రికెట్ యూత్ క్లబ్- లేమామిడి, ఆధ్వర్యంలో



షాద్ నగర్ సూర్య టుడే ప్రతినిధి (ఏప్రిల్ 15): ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ క్రికెట్ యూత్ క్లబ్ లేమామిడి ఆధ్వర్యంలో ప్రారంభించిమని గ్రామ మాజీ సర్పంచ్ శ్రీశైలంగౌడ్ తెలిపారు. మాట్లాడుతూ... యువత వేసవి సెలవుల సందర్భంగా విద్యాసంస్థలు కు సెలవులు ఉండడంతో క్రీడలలో ఉత్సాహం చూపిస్తూ.. కేశంపేట మండలం పరిధిలోని లేమామిడి గ్రామంలో మంగళవారం ప్రారంభించామని అన్నారు. గ్రామంలో యువకులు క్రీడలలో ఎంతో నైపుణ్యత కలిగి ఉన్నారని అందులో క్రికెట్ క్రీడలలో ఎన్నోసార్లు మండల స్థాయి జిల్లా స్థాయి లో గెలిచి బహుమతులు తీసుకున్నారని తెలిపారు. ఈ క్రీడలకు గ్రామస్థాయి క్రీడాకారులు పాల్గొనేందుకు ఆసక్తి చూపిస్తున్నారని అన్నారు. క్రీడాకారులకు ఎండాకాలం ఉన్నందున త్రాగునీరు, టెంట్లు, సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. మొదటి బహుమతి 30 వేల రూపాయలు రెండవ బహుమతి 20వేల రూపాయలు,
ప్రతి మ్యాచ్ కి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ బహుమతులు ఇవ్వబడును అని తెలిపారు. క్రికెట్ ఆడే ఆటగాళ్లకు మరియు ప్రేక్షకులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా గ్రామస్తులు యువకులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ శ్రీశైలం గౌడ్, జగత్ రెడ్డి జైపాల్ రెడ్డి, భాషిథ్, ప్రకాష్ గౌడ్, అంజి నాయక్, శేఖర్ రెడ్డి, సురేష్ రెడ్డి,బాలోజీ, క్రికెట్ ఆటగాళ్లు యువకులు పాల్గొన్నారు.

# సొంత నిధులతో మూడు మూడు బోర్లు వేయించిన

## - కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా సిద్దం.ఉజ్వల్ రెడ్డి





సూర్య న్యూస్ జహీరాబాద్ ఏప్రిల్ 15 నీటి సమస్య ఉందని స్థానిక ప్రజలు తన దృష్టికి తేవడంతో నేను ఉన్నాను మీ సమస్య పరిష్కారం చేస్తానని ఇచ్చిన మాటకీ కట్టుబడి ఉండి స్వయం కృషితో జహీరాబాద్ పట్టణంలోని రాంనగర్ లో రెండు బోర్లు,గాంధీనగర్ లో ఒకటి బోర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా??సిద్దం.ఉజ్వల్ రెడ్డి వేయించారు. ముందుగా డా??సిద్దం.ఉజ్వల్ రెడ్డి బోరు వేయ్యడానికీ పూజా నిర్వహించి కొబ్బరికాయ కోట్టి బోరు తవ్వకాన్ని ప్రారంభించారు. దీంతో వివిధ కాలనీలకు సంబంధించిన ప్రజలు హర్షవ్యక్తం చేస్తూ డా??సిద్దం.ఉజ్వల్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# అంబేద్కర్ ఆశయాల కోసం కృషి

- ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి
- రాజ్యాంగబద్ధంగానే ఎస్సీ వర్గీకరణ
- పేద ప్రజల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి
- యాచారంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఘనంగా జయంతి వేడుకలు



యాచారం సూర్య న్యూస్ ( ఏప్రిల్ 14):. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. సోమవారం అనంతరం అమరుల వీరుల బిఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రావ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. శాసనసభలో కాంగ్రెస్ ప్రభుత్వం చట్టబద్ధంగా ఐదు చట్టాలను చేయడం శుభ పరిణామం అని అన్నారు. రాజ్యాంగం ప్రకారం ఎస్సీ వర్గీకరణ మూడు గ్రూపులుగా విభజించి న్యాయం చేయడం కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమని తెలిపారు. రాబోయే భవిష్యత్తులో ఫ్యూచర్ సిటీ పేరుతో యాచారం అభివృద్ధి దశలో ముందుకెళ్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి పేద కుటుంబం నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించే బాధ్యత తీసుకుంటానని భరోసా ఇచ్చారు. ప్రతి ఒక్కరూ చదువుకోవాలని సూచించారు.

దళితులు చదువుతోని ఆర్థికంగా ముందుకు వెళ్లే పరిస్థితి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మస్కు నరసింహ, మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, కొప్పు భాష, ఆలంపల్లి నరసింహ, మాజీ సర్పంచ్ బోడ కృష్ణ, మస్కు రమేష్, చింతుల్ల సాయిలు, జోగు అంజయ్య, రామకృష్ణ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరివాడు

**-అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కృష్ణ, ప్రధాన కార్యదర్శి జోగు సత్యం**
**-అంబేద్కర్ ని ఆదర్శంగా తీసుకోవాలి**
**-కుల వివక్ష వ్యతిరేకంగా పోరాడిన వ్యక్తి**
**-రాజకీయ వేత్త, సంఘసంస్కర్త,**
**-భారతరత్న అవార్డు గ్రహీత**
**-వాడవాడలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు**

యాచారం సూర్య న్యూస్ (ఏప్రిల్ 14):. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అందరివాడు, కొందరికి పరిమితం కాదని వక్తలు మాట్లాడారు. సోమవారం యాచారం మండలంలోని వాడవాడలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కుల వివక్షకు వ్యతిరేకంగా ఆయన చేసిన అవిశ్రాంత పోరాటం సామానత్వం, స్వేచ్ఛ, సోదర భావం, దేశ ప్రజలకి ఆదర్శంగా నిలిచారు. బడుగు బలహీన వర్గాలకు విద్య, వైద్యం, అందించాలని అది ప్రభుత్వాల బాధ్యతని గుర్తు చేశారు. మొక్కకు నీరు పోయడం ఎంత అవసరమో, ఆలోచనకు ప్రచారం కూడా అంతే అవసరమని, లేకుంటే ఈ రెండు పదాలు వాడి పోతాయని గుర్తు చేశారు. అంబేద్కర్ ముసాయిదా కమిటీ చైర్మన్ గా నియమితులయ్యారు. అంటరాని నిర్మూలన కోసం కుల వివక్షకు వ్యతిరేకంగా ఎంతగానో పోరాడారు. రాజ్యాంగం ఒకే దశలో వ్యక్తులందరూ దేశాన్ని పరిపాలించుకోవడానికి దాని ఆధారంగా రాజ్యాంగం రూపొందించబడింది. రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ హక్కులు, విధులను సక్రమంగా అమలు తీసుకునేలా భారత దేశ ప్రజలేదేనని అంబేద్కర్ మాట, వాడవాడలో ఆయనకు నివాళులు, అర్పించారు.

చింతపట్లలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయం ముందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు ఎన్ ఆర్ కృష్ణ, జోగుసత్యం, ఆర్ ఐ రామకృష్ణ, సెక్రెటరీ రవికుమార్ రెడ్డి, మాజీ ఎంపిటిసి ఇబ్రహీం, ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షుడు సతీష్, సిపిఎం నాయకులు పి వెంకటయ్య, సిహెచ్ సత్యం, మెతుకుపల్లి రమేష్, గిరి ప్రభాకర్, మస్కు గణేష్, యుటిఎఫ్ మండల అధ్యక్షుడు పి అంజయ్య, ఉపాధ్యాయులు బండి గణేష్, బండి జగదీష్, బండికంటి శ్రీను డీజే, కాకులారం గణేష్, తదితరులు పాల్గొన్నారు.

గునుగల్ గ్రామములో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను మాజీ వైస్ ఎంపీపీ గజ్జి రామకృష్ణ, శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బాసాని బుచ్చిరెడ్డి, మచ్చ లక్ష్మణ్, కాశమల్ల యాదయ్య, అనుమండ్ల కృష్ణ, గిరి రవీందర్, బుర్కి అశోక్, కుంటి నరసింహ, కృష్ణమూర్తి, మన్యం సత్యం తదితరులు పాల్గొన్నారు.

చౌదర్పల్లి లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబ్ జగ్జీవన్ రావుల విగ్ర ఆవిష్కరణ జరిగింది. వారి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిద్ధపురం శ్రీకాంత్, కొమ్ము రామకృష్ణ, కొమ్ము రాములు, కొమ్ము యాదయ్య, లక్మల్ల ఆనందు, కొమ్ము సురేష్,






తిప్పర్తి రాములు, జైతారం వినోద్, అమీర్పేట్ మల్లేష్, దానేలు ముస్తఫా, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

తమలోని గూడ లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంత్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తొట్ల చంద్రయ్య ఉపాధ్యాయుడు, కే జంగయ్య ,ఎస్ జంగారెడ్డి, యాదయ్య, బాల్రాజ్, రమేష్, అరుణ్, మహేష్ ,రవి, సురేష్ ,తరుణ్, ఆశ వర్కర్లు స్వరూప, వి.బి.కె శోభ, తోట్ల రేణుక తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ గీత దాటితే ఊరుకునేది లేదు

హైదరాబాద్,ఏప్రిల్15( రాష్ట్రంలో మంత్రివర్గ విస్తరణ నేపథ్యంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు చేస్తున్న వ్యాఖ్యలు దుమారం రేపుతున్న వేళ...ఎమ్మెల్యేలకు సిఎం రేవంత్ రెడ్డి సున్నితంగా హెచ్చరిక చేశారు. ఎవ్వరు కూడా పా÷-టీ లైన్ దాటి మాట్లాడవద్దని అన్నారు. మంత్రివర్గ విస్తరణ అన్నది అదిష్టానం నిర్ణయమని కూడా స్పష్టం చేశారు. శంషాబాద్ నోవాటెల్ హోటల్‌లో జరిగిన కాంగ్రెస్ శాసనభాపక్ష సమావేశంలో సిఎం రేవంత్ మాట్లాడారు. తనకు మంత్రి పదవి రాకుండా జానా రెడ్డి అడ్డుకుంటున్నారని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రచ్చ చేస్తే.. పదేళ్లు పార్టీని కాపాడుకున్న మమ్మల్ని కాదని.. వేరే పార్టీలు తిరిగొచ్చిన వారికి పదవులు ఇస్తారా అని ప్రేమ్‌సాగర్ రావు పరోక్షంగా ప్రభుత్వానికే వార్నింగ్ ఇచ్చారు. ఇలా ఒక్కొక్కరుగా కాంగ్రెస్ ఎమ్మెల్యే బహిరంగంగా అసంతృప్తి వ్యక్తం చేస్తుండటంపై సీఎం రేవంత్ రెడ్డి అసహనం వ్యక్తం చేశారు. ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదంటూ కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు హెచ్చరికలు చేశారు.మంత్రి పదవులను అధిష్ఠానం చూసుకుంటుందని తెలిపారు. పార్టీ గీత దాటితే ఊరుకునేది లేదని ఎమ్మెల్యేలను హెచ్చరించారు. పార్టీకి ఇబ్బంది కలిగిస్తే నేతలే ఇబ్బందులు ఎదుర్కొంటారని అన్నారు. పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడితే లాభం కంటే నష్టమే ఎక్కువ అని చెప్పారు. మంత్రివర్గ విస్తరణపై అధిష్ఠానందే తుది నిర్ణయమని స్పష్టం చేశారు. మంత్రివర్గ విస్తరణపై ఎవరేం మాట్లాడినా ఉపయోగం లేదని అన్నారు. మీరు మాట్లాడేదంతా రికార్డవుతుందని హెచ్చ రించారు.అలాే గకాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఎవరూ సోషల్‌మీడియా వాడటం లేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రభుత్వంపై నెగిటివ్ ప్రచారం చేస్తుంటే.. ఎమ్మెల్యేలు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. పలువురు ఎమ్మెల్యేలు హైదరాబాద్‌కే పరిమితమవుతున్నారని అన్నారు. వీకెండ్ రాజకీయాలు చేయొద్దని సూచించారు. రేవంత్‌రెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ శాసనసభా పక్షం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం.. పలువురు ఎమ్మెల్యేలను హెచ్చరించినట్లు తెలుస్తోంది. పార్టీకి ఇబ్బంది కలిగిస్తే నేతలే ఇబ్బందులు ఎదుర్కొంటారు. పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడితే లాభం కంటే నష్టమే ఎక్కువ. మంత్రివర్గ విస్తరణపై అధిష్ఠానం నిర్ణయమే ఫైనల్. దీనిపై ఎవరేం మాట్లాడినా ఉపయోగం లేదని సీఎం తేల్చి చెప్పారు. మంత్రి పదవులపై ఒకరికి మించి మరొకరు లీకులు ఇస్తున్నారని అసహనం వ్యక్తం చేసిన సీఎం.. ఇష్టం వచ్చినట్లు- మాట్లాడితే మంత్రి పదవులు రావన్నారు. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు జాగ్రత్తగా పని చేసుకోవాలని సూచించారు. కాగా, మంత్రి వర్గ విస్తరణపై కొందరు ఆశావహులు బహిరంగంగానే తమ అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు.



తనకు మంత్రి పదవి ఇవ్వకుంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఏకంగా హుకుం జారీ చేశారు. మరోవైపు.. మంత్రి పదవి విషయంలో మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. ఇలా మంత్రి వర్గ విస్తరణపై ఆశవహులు బహిరంగంగ మాట్లాతుండటంతోనే తాజాగా జరిగిన సీఎల్పీ భేటీలో సీఎం రేవంత్ రెడ్డి వార్నింగ్ ఇచ్చినట్లు తెలిసింది. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సీఎం రేవంత్‌రెడ్డి పార్టీ నేతలకు దిశా నిర్దేశర చేశారు. ఎమ్మెల్యేలు ప్రతి గ్రామంలో పర్యటించేలా కార్యాచరణ చేపట్టాలన్నారు. రేపటి నుంచి జూన్ 2 వరకు ఎమ్మెల్యేలు గ్రామాల్లో పర్యటించాలి. నేను కూడా మే 1 నుంచి జూన్ 2 వరకు ప్రజలతో మమేకమవుతా. ప్రతిపక్షాల ప్రచారా న్ని నమ్మి.. బుల్డోజర్లు పంపిస్తున్నారని ప్రధాని మాట్లాడుతున్నారు. భాజపా, భారాస కలిసి ప్రజా ప్రభుత్వంపై విష ప్రచారం చేస్తున్నాయి.

# పింక్‌బుక్‌లో బెదిరింపు నేతల పేర్లు

కామారెడ్డి,ఏప్రిల్15

: ఎవరెవరు బెదిరిస్తున్నారో వాళ్ల పేర్లను బరాబర్ పింక్ బుక్కులో రాసుకుంటాం.. బెదిరింపులకు పాల్పడేవారిని ఎట్టిపరిస్థితుల్లో వదిలిపెట్టేదే లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ కార్యకర్తలను వేధిస్తున్న కాంగ్రెస్ నాయకులపై ఎమ్మెల్సీ కవిత ఫైర్ అయ్యారు. బాన్సువాడలో బీఆర్ఎస్ రజతోత్సవ

సన్నాహక సమావేశంలో కవిత పాల్గొని ప్రసంగించారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభకు వెళ్లవద్దని కొంత మంది ఫోన్లు చేసి బెదిరిస్తున్నట్లు- తెలిసింది. కేసులు పెట్టించే పోలీస్ స్టేషన్లకు ఈడ్చిన వాళ్లను క్షమించే ప్రసక్తే లేదు. బీఆర్ఎస్ కార్యకర్తలను వేధించే కాంగ్రెస్ నాయకులు, అధికారులు ఎవరైనా ఊరుకునేదే లేదు. కాంగ్రెస్ నాయకుల తాటాకు చప్పుళ్లకు భయపడేదే లేదు. వాళ్ల తాతలు, ముత్తాతలు, జేజమ్మలు ఎవరు దిగొచ్చినా కూడా భయపడేవాళ్లెవరూ లేరు ఇక్కడ అని ఎమ్మెల్సీ కవిత తేల్చిచెప్పారు. మాట తప్పడం... మడమ తిప్పడమే కాంగ్రెస్ నైజం. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ సంతకాలు పెట్టిన గ్యారెంటీ కార్డులను కాంగ్రెస్ నాయకులు ఇంటింటికి పంచి ఓట్లేయించుకున్నారు. ఇప్పుడు గ్యారెంటీలు అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తున్నది. గతంలో తెలంగాణ ఇస్తామని హామీ ఇచ్చి పదేళ్ల పాటు- అరిగోస పెట్టింది కాంగ్రెస్ పార్టీ. వందలాది మంది తెలంగాణ బిడ్డల ఆత్మబలిదానాలకు కారణం కాంగ్రెస్ పార్టీ. ఏడాదిన్నర పాలనలోనే ఇంత వ్యతిరేకత మూటగట్టు-కున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి నోబుల్ ప్రైజ్ ఇవ్వాలని కవిత విమర్శించారు. ప్రతీ ఇంటి నుంచి ఒకరు రజతోత్సవ సభకు రావాలి. తెలంగాణ గడ్డ మీద అగ్గిపెట్టించి రాష్ట్రాన్ని సాధించిన చరిత్ర బీఆర్ఎస్ పార్టీది. నలిగిపోయిన ఆత్మగౌరవాన్ని రెపరెపలాడించింది బీఆర్ఎస్ పార్టీ. స్వతంత్ర దేశంలో లక్ష్యాన్ని చేరిన ఏకైక పోరాటం కేసీఆర్ నేతృత్వంలోని తెలంగాణ ఉద్యమం మాత్రం. వీరులు మాత్రమే లక్ష్యం చేరే వరకు పోరాటం చేస్తారు... అది కేసీఆర్‌తో మాత్రమే సాధ్యమైంది. ప్రజాస్వామ్య పంథాను నమ్ముకొని హింసాయుతంగా పోరాటం చేసి తెలంగాణ సాధించాము. త్యాగాలతో తెలంగాణ కోసం కేసీఆర్ మొదటి అడుగు వేశారు. కేంద్ర మంత్రి పదవిని సైతం గడ్డిపోచలా వదిలేసిన ఘనత కేసీఆర్‌ది. ఎవరో భిక్షపెడితేనో, ఎవరో దయదలచి ఇస్తే తెలంగాణ రాలేదు. కేసీఆర్ త్యాగం, కృషి, పోరాటపటిమ వల్ల తెలంగాణ సాధ్యమైంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే తెలంగాణలో కటిక చీకటి వస్తుంది, నక్సలైట్ల రాజ్యం



వస్తుందని అప్పటి సీఎం కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. కానీ తెలంగాణ వచ్చిన తర్వాత వెలుగు జిలుగుల తెలంగాణను తయారు చేసుకున్నాం. కోటి ఎకరాల మాగాణను తయారు చేసుకున్నాం. సాగు నీళ్ల పన్ను మాఫీ చేసిన వ్యక్తి కేసీఆర్. రైతు బంధు, రైతు బీమా వంటి అనేక కార్యక్రమాలను కేసీఆర్ చేపట్టారని వివరించారు. చివరి గింజ వరకు వడ్లు కొని కేసీఆర్ చరిత్ర సృష్టించారని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. గతంలో తెలంగాణ ఇస్తామని హామీ ఇచ్చి పదేళ్ల పాటు- అరిగోస పెట్టింది కాంగ్రెస్ పార్టీ. వందలాది మంది తెలంగాణ బిడ్డల ఆత్మబలిదానాలకు కారణం అదే పార్టీ అని కవిత విమర్శించారు. ఏడాదిన్నర పాలనలోనే ఇంత వ్యతిరేకత మూటగట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి నోబుల్ ప్రైజ్ ఇవ్వాలని ఎద్దేవా చేశారు.